క్లుప్తంగా

ముందస్తు అరెస్ట్



పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు రఫీఖాన్, సాంబయ్య, సురేందర్‌రెడ్డి

ఇల్లందకుంట: ఐదేళ్లలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సెక్రటేరియట్ ఎదుట నిర్వహించే శాంతియుత ధర్నాకు వెళ్తున్న పలువురు మాజీ సర్పంచులను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్‌చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వంతడ్పుల మాజీ సర్పంచ్ కంది దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు సర్పంచ్‌లను ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మొండి వైఖరి మార్చుకోవాలన్నారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచులు ఎండీ రఫీఖాన్, గురుకుంట్ల సాంబయ్య, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

వీణవంక : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నేపథ్యంలో పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడారు. పదవి కాలం ముగిసి ఏడు నెలలు కావస్తున్నా గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులు రావడంలేదని, అప్పుల పాలైనామని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు ఇవ్వని పక్షంలో గ్రామాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలను తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీల కుమారస్వామి, పాదిల రమేశ్, పోతుల నరసయ్య, మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ పోరాటం స్ఫూర్తిగా తీసుకోవాలి

జమ్మికుంట: దూదేకుల కులస్తు(మైనార్టీ)లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆల్‌బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూశ్ డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, గుర్తింపు కోసం దూదేకుల కులస్తులు ఎస్సీ వర్గీకరణపై మంద కృష్ణమాదిగ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో దూదేకులు ఉపాధి లేక పేదరికంలో జీవనం సాగిస్తున్నారని, బీసీ బీలో కలపడం వల్ల ఉద్యోగాలు, చదువులో అనేక ఇబ్బందులు ఎదురుక్కొంటున్నారని, ముస్లిం రిజర్వేషన్ పరంగా హిందువుల్లో ఫార్వార్డ్ క్యాస్ట్‌తో సమానంగా చూస్తున్నారని, సామాజిక, రాజకీయంగా బలంగా లేక దూదేకులు వెనుకబడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.

అట్రాసిటీ కేసు

జమ్మికుంట: కులం పేరుతో దూషించిన ఐదుగురిపై శుక్రవారం అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లికి చెందిన రేవెల్లి సమ్మయ్యను పల్లపు తిరుపతి, స్వరూప, అరవింద్, గంజికర్ ప్రకాశ్, సింధు పాత పగల నేపథ్యంలో మద్యం సేవించి, ఇంటికొచ్చి కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. ఐదుగురిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ఆర్టీసీ బస్సు–బైక్ ఢీ

శంకరపట్నం: మండల కేంద్రంలో శుక్రవారం కరీంనగర్–వరంగల్ రహదారిపై ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో యువతికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన రావిత్రే రాధ(19), వేడె దత్తు (24) బైక్‌పై వరంగల్ నుంచి ఆసిఫాబాద్‌కు వెళ్తుండగా కరీంనగర్ నుంచి హన్మకొండ వైపు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు కేశవపట్నం శివారులో ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రగాయాలైన యువతిని 108 వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

పరామర్శ

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు సీపీఐ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెంట సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి, సీనియర్ నాయకులు తేరాల సత్యనారాయణ, ముద్రకోల రాజయ్య, అందె చిన్నస్వామి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, ఉస్మాన్, బింగి స్వామి, ఉత్తమాచారి, పుల్లయ్య, సంపత్, తిరుపతి పలువురు ఉన్నారు.

నేడు సంస్మరణ సభ

చొప్పదండి: పట్టణంలో శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షుడు తిరుపతిగౌడ్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు హాజరవుతారని, నియోజకవర్గంలోని నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



చొప్పదండి: పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, తదితరులు



మానకొండూర్‌లో అన్నప్రాసన..

తల్లిపాలే బిడ్డకు దివ్యౌషధం

మానకొండూర్: తల్లిపాలే బిడ్డకు దివ్యౌషధమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అరుణ అన్నారు. మండలంలోని కెల్లెడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని సూచించారు. తల్లి పాలు పట్టించే పద్ధతులు, నియామకా లు, పోత పాలవల్ల నష్టాలను వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఏఎన్ఎం విజయ, ఆశా రమ, వీవోఏ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్ స్వరూపరాణి, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

చొప్పదండి: తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించాలని, పోషకాహారంతో పాటు తల్లిపాలు అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి కోరారు. మండలంలోని ఆర్నకొండలో శుక్రవారం సభ నిర్వహించారు. రుక్మాపూర్‌లో మాజీ ఎంపీపీ రవీందర్ తల్లిపాల ప్రాముఖ్యత వివరించారు. ఆయా కార్యక్రమాలలో జబ్రీన్, అమృత లక్ష్మి పాల్గొన్నారు.

శంకరపట్నం: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ కవిత అన్నారు. లింగాపూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవంనిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి మాట్లాడుతూ.. తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వైద్యాధికారి గ్రీష్మ, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని సూపర్‌వైజర్ రాజశ్రీ తెలిపారు. చెల్పూర్ సెక్టార్ ఇంద్రనగర్ అంగన్‌వాడీ సెంటలర్‌లో తల్లిపాల వారోత్సవంలో భాగంగా గర్భిణులతో సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఆశా, ఏఎన్ఎంలు, డాక్టర్ల సలహాలు తీసుకోవచ్చని తెలిపారు. పిల్లల బరువు ప్రతినెలా మొదటి వారంలో తీయించుకోవాలనీ, పోషణ స్థితి తల్లిదండ్రులు తెలుసుకోవాలని, అలాగే ఆర్థిక అక్షరాస్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలు వివరించారు. కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ నాగరాజు, ఎస్ఎఫ్ఎల్ రోహిణి, ఏఎన్ఎం కె.జయమ్మ, ఆశ కార్యకర్త పి. సుజాత, అంగన్‌వాడీ టీచర్ సరిత, గర్భిణులు, పిల్లలు పాల్గొన్నారు.

గన్నేరువరం: ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇశ్రత్ సుల్తానా, వైద్యాధికారి సాహితి అన్నారు. మండలంలోని జంగపల్లి ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. బిడ్డకు పాలివ్వడం వల్ల బ్రెస్ట్‌క్యాన్సర్ రాకుండా ఉంటుందని, తల్లి పాలల్లో అన్నిరకాల పోషకాలుంటాయని, బిడ్డ పెరుగుదలకు దోహదపడతాయన్నారు. గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, అంగన్‌వాడీ టీచర్లు ఆటికం రజిత, బొజ్జ సరోజన, తల్లులు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మడిపల్లి, శంభునిపల్లి, కోరపల్లి, జమ్మికుంట–2 గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకత వివరించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. మున్సిపల్ పరిధి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్స్ సంధ్య, హిమబిందు, మహోన్నత, హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ అరుణ, సదానందం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శిరీష, ఏఎన్ఎంలు వనజ, సంధ్య, రజిత, మణెమ్మ, మంజుల, అంగన్‌వాడీ సబ్బింది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రామడుగు: కొక్కెరకుంటలో...



గన్నేరువరం: తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఇశ్రత్ సుల్తానా, వైద్యాధికారి సాహితి

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

హుజూరాబాద్: పరిసరాల శుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఐదు, ఆరు వార్డుల్లో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడారు... వార్డుల్లోని ప్రజలు చెత్తను మురుగుకాలువల్లో వేయకుండా ఇంటింటికీ వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని కోరారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలలో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ అపరాజ ముత్యంరాజు, మెడికల్ హెల్త్ అధికారి జరీనా, హెల్త్ సూపర్‌వైజర్ సత్యం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు, శానిటరీ జవాన్ ఆరెల్లి రమేశ్, ఆశ వర్కర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



శుభ్రత పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాధిక

ఉపాధ్యాయులకు సన్మానం



మాట్లాడుతున్న ఎంఈవో వేణుకుమార్, టీచర్లు

గంగాధర: మండలంలోని బూర్గుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు లక్ష్మణ్‌కుమార్, కె.అశోక్‌కుమార్, టి.శ్యాంసుందర్, రత్నమాలను శుక్రవారం విద్యార్థులు, గ్రామస్తులు, టీచర్లు ఘనంగా సన్మానించారు. ఎంఈవో వేణుకుమార్ మాట్లాడారు. పాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమన్నారు. పని చేసే ప్రతి గ్రామంలో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ సాగి రమ్య, మాజీ ఎంపీటీసీ దూలం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. వో వేణుకుమార్ మాట్లాడారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు తప్పవని పని చేసిన ప్రతి గ్రామంలో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ సాగి రమ్య, మాజీ ఎంపీటీసీ దూలం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీవోకు..



సతీశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

జమ్మికుంట: జమ్మికుంట ఎంపీవో సతీశ్‌కుమార్ హుజూరాబాద్‌కు బదిలీపై వెళ్లగా ఎంపీడీవో భీమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం వీడ్కోల్ పలికారు. ఈసందర్భంగా సతీశ్‌కుమార్‌ను శాలువాలతో సత్కరించారు. జమ్మికుంట ఎంపీవోగా ఇల్లందకుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న వెంకటేశ్వర్లు బదిలీపై వస్తున్నారని, మండలం పరిధిలోని 17 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వచ్చారని, నాగారం, నగురం, వెంకటేశ్వరపల్లి గ్రామాలకు కార్యదర్శి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెంట్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ సదాశివరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీహరి, టైపిస్ట్ శ్రీనివాస్, అటెండర్ అలీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

కెపాసిటర్ల వినియోగంపై రైతులకు అవగాహన

సైదాపూర్: మండలంలోని సైదాపూర్ పంచాయతీ పరిధి బొత్తలపల్లిలో శుక్రవారం విద్యుత్ పంపుసెట్ల వద్ద కెపాసిటర్ల వినియోగంపై ఏఈ ఆంజనేయులు రైతులకు అవగాహన కల్పించారు. కెపాసిటర్ల వాడకం, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవని ఏఈ వివరించారు. 3 హెచ్‌పీ మోటారుకు 1 కేవీఏఆర్, 5 హెచ్‌పీ మోటార్‌కు 2కేవీఏఆర్, 7.5 హెచ్‌పీ మోటార్లకు 3 కేవీఏఆర్ రేటింగ్ కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది రజినీకాంత్, సాయిరాం, సుధాకర్,రాజు, రైతులు ఉన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతపై..

శంకరపట్నం: మండలంలోని రైతువేదికలో పచ్చదనం, పరిశుభ్రతపై మండల ప్రత్యేకాధికారి నాగార్జున శుక్రవారం స్వశక్తి సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 9వ తేదీన మొక్కలు పెంపకం, ముగ్గుల, వ్యాసరచన పోటీలు, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించాలని, పచ్చదనం, పరిశుభ్రతలో మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఏఓ శ్రీనివాస్, ఏపీఓ శారద, ఏపీఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై..

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో శుక్రవారం ట్రాలీఆటోడ్రైవర్లు, కార్మికులకు హెడ్‌కానిస్టేబుల్ రామచంద్రం సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని సూచించారు. ఓటీపీలు, బ్యాంక్‌కు సంబంధించిన వివరాలు అపరిచితులకు చెప్పొద్దన్నారు.

శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఈవో బదిలీ

ఇల్లందకుంట: అపరభద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఈవో కందుల సుధాకర్ బదిలీ అయ్యారు. కరీంనగర్ మార్కెట్‌రోడ్డులోని వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి బదిలీ చేస్తూ రాష్ట్ర దేవదాయశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సుమారు నాలుగున్నరేళ్ల పాటు విధులు నిర్వహించారు. రెగ్యులర్ కార్యనిర్వహణ అధికారి వచ్చే వరకు ఇన్‌చార్జి ఈవోగా కందుల సుధాకర్ కొనసాగనున్నారు. ఇక్కడ చాలా సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఆలయ సిబ్బందిలో కొందరు ఒకటి రెండు రోజుల్లో బదిలీ కానున్నట్లు తెలిసింది.

ఆర్టీసీ కార్గో సేవలు వినియోగించుకోవాలి

వీణవంక: ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్గో మేనేజర్ రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని చల్లూరు గ్రామంలో ఫ్రెండ్స్ మీ సేవలో ఆర్టీసీ కార్గో పాయింట్‌ను ప్రారంభించారు. రాష్ట్రంలో అన్ని పట్టణ ప్రాంతాలతోపాటు ఇతర రాష్ట్రాలకు పార్సిల్స్, కొరియర్లు, తక్కువ చార్జితో వేగంగా రవాణా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సేల్స్ టీమ్ లీడర్ రాజు, అన్వేశ్, చంద్రమొగిలి, నరేశ్, శ్రీనివాస్, గోనెల సమ్మన్న పాల్గొన్నారు.

సప్తదాన మహోత్సవం

చొప్పదండి: మండలంలోని కొలిమికుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అమ్మ భగవాన్ సేవా సమితి సభ్యులు శుక్రవారం పలకలు, పెన్నులు, ఇతర సామగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. 15 వరకు సప్తదాన మహోత్సవం పేరుతో సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎల్లారెడ్డి, తిరుపతి, రమాదేవి, చంద్రకళ, శ్యామల, తార, విజయలక్ష్మి, జలజ, విజయ పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

చిగురుమామిడి: మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టు మిగులు పనులకు ప్రభుత్వం రూ.437 కోట్లు మంజూరు చేయడం సంతోషించదగిన విషయమని, దశాబ్దాల కళ నెరవేరిందన్నారు. బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రవీందర్, డీసీసీ ప్రధానకార్యదర్శి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు సత్యనారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్, మండలశాఖ ఉపాధ్యక్షుడు నరేందర్‌సింగ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు స్వప్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని ఘనపూర్‌లో కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ప్రాజెక్టు మిగులు పనులకు నిధులు కేటాయించడం ఆయాగ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, భువనచంద్ర, రాజు, శ్రీధర్, గణేష్, శ్రీనివాస్, హమీద్, రాజయ్య ఉన్నారు.

• ఎస్సీ వర్గీకరణ తీర్పుపై హర్షం

సాక్షి నెట్‌వర్క్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు, న్యాయవాదులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు, క్షీరాభిషేకం చేశారు. సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఉపకులాలు లబ్ధి పొందుతాయని, వర్గీకరణకు సహకరించిన ప్రతి ఉద్యమకారుడికి ధన్యవాదాలు తెలిపారు. మందకృష్ణ పోరాటాలు చిరస్మరణీయమన్నారు. ఏళ్ల నిరీక్షణకు తెరపడిందని, కోర్టు తీర్పు వచ్చిన వెంటనే స్పందించి అసెంబ్లీలో చర్చ పెట్టి అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏడుగురు జెడ్జీలతో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తు, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్

చిగురుమామిడి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్ తనిఖీ చేశారు. అధికారులతో కలిసి వసతి గృహ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల రోజువారి భోజనం, తాగునీరు, దోమల నివారణ చర్యలు, క్రీడా సామగ్రితో పాటు మౌలిక వసతులు హాస్టల్ వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. వెంట ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్, తహసీల్దార్ రమేశ్, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐలు సంతోష్‌కుమార్, అరుణ్‌కుమార్, ఎంపీఓ శ్రవణ్‌కుమార్ పలువురు అధికారులున్నారు.

గన్నేరువరం: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని అజయ్‌యాదవ్ తనిఖీ చేశారు. విద్యార్థుల వివరాలు, వసతులను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్ర కారం ఆహారం అందించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.



చిగురుమామిడి ఎస్సీ బాలుర హాస్టల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్

బాధ్యతలు స్వీకరణ

హుజూరాబాద్ టౌన్ సీఐగా తిరుమల్



తిరుమల్, సీఐ

హుజూరాబాద్: హుజూరాబాద్ టౌన్ సీఐగా జి.తిరుమల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం సీఐగా పనిచేసిన బొల్లం రమేశ్ కరీంనగర్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. కరీంనగర్ నుంచి తిరుమల్ హుజూరాబాద్‌కు బదిలీపై వచ్చారు.

సబ్ రిజిస్ట్రార్‌గా ఇంతియాజొద్దీన్ ..

హుజూరాబాద్ సబ్ రిజిస్ట్రార్‌గా ఇంతియాజొద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం పనిచేసిన మక్సూద్ అలీ స్థానంలో చార్జి తీసుకున్నారు. హుజూరాబాద్ ఎంపీఓగా పనిచేసిన సురేందర్ తిమ్మాపూర్‌కు బదిలీ కాగా జమ్మికుంట ఎంపీవో సతీశ్‌రావు హుజూరాబాద్‌కు బదిలీఅయ్యారు.

హుజూరాబాద్ తహసీల్దార్‌గా కనకయ్య..

హుజూరాబాద్ మండల తాహసీల్థార్‌గా కె. కనకయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం హుజూరాబాద్ తాసిల్దార్‌గా ఉన్న విజయ్‌కుమార్ తిమ్మాపూర్‌కు బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న కనకయ్య హుజూరాబాద్ కు వచ్చారు.

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా మల్లేశం



మల్లేశంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ సిబ్బంది, వ్యాపారులు

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా ఆర్. మల్లేశం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హుజూరునగర్ వ్యవసాయ మార్కెట్ నుంచి బదిలీపై జమ్మికుంటకు రాగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా విధులు నిర్వహించిన గగూలోతు రెడ్యా నాయక్ నర్సంపేట్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు. కాగా బాధ్యతలు స్వీకరించిన మల్లేశంను కార్యాలయం సిబ్బంది, వ్యాపారులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ టూ కార్యదర్శి రాజా, అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

గన్నేరువరం కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి..



వెంకట్‌రెడ్డి

గన్నేరువరం: గన్నేరువరం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి కార్యదర్శి వెంకటేశ్ సైదాపూర్ మండలంలోని పెర్కపల్లికి బదిలీ కాగా తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామ పంచాయతీ నుంచి వెంకట్‌రెడ్డి బదిలీపై వచ్చారు. కార్యక్రమంలో చొక్కారావుపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, కారోబార్ మాధవరావు, ఎలక్ట్రీషన్ పాశం ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన తర్వాతే వర్గీకరణ చేపట్టాలి

హుజూరాబాద్: కులగణన తర్వాత వర్గీకరణ అమలు చేయాలని ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఎస్సీ ఉపకులాలు 2011 జనాభా లెక్కల ప్రకారం 30 లక్షల వరకు ఉంటారని, ప్రస్తుతం జనాభా రెట్టింపు కావొచ్చు, ఇప్పటికిప్పుడు ఎస్సీ వర్గీకరణ చేస్తే ఉపకులాలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. వర్గీకరణ ఫలాలు ఉప కులాలకు అందాలంటే తక్షణమే కులగణన చేయాలని, అంబేద్కర్ అభయాస్తంలో భాగంగా ప్రభుత్వం 37 కార్పొరేషన్లకు చైర్మన్లు నియమించి ఉపకులాల కార్పొరేషన్‌ను విస్మరించిందన్నారు. ఇప్పటికైనా ఉప కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్‌గా బైరి వెంకటేశంను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాజేష్, లింగయ్య, అంజి, సతీష్ వర్మ, సందీప్, రాజు, రామచంద్రం, వెంకటేష్ ,జాన్, సాయికుమార్, పాల్గొన్నారు.

తొమ్మిదో రోజుకు రిలే నిరాహార దీక్ష

గంగాధర: ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గర్షకుర్తి గ్రామానికి చెందిన చేనేత కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారంతో తొమ్మిదో రోజుకు చేరింది. దీక్షలో పాల్గొన్న కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. పవర్‌లూమ్ పరిశ్రమకు ప్రభుత్వం వస్త్రఉత్పత్తి ఆర్డర్లు అందించి కార్మికులు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పనులు లేకుంటే పస్తులుండాల్సిందేనని, ఆత్మహత్యలే దిక్కని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలో నాయకులు గడ్డం నారాయణ, అలువాల విఠోభ, చిందం సత్యనారాయణ, తిరుపతి, వేణు, సిరిమల్ల అశోక్, దూస మధు, అంబటి రమేశ్, అలువాల రమేశ్, బుదారపు మల్లేశం పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని అడ్డుపెట్టుకొని మొసలికన్నీరు’



మాట్లాడుతున్న సంపత్‌గౌడ్, నాయకులు

మానకొండూర్: బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని అడ్డుపెట్టుకొని మొసలికన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో నాయకులతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు మంత్రి పదవి ఇచ్చి సబితాఇంద్రారెడ్డికి సముచిత గౌరవం ఇస్తే బీఆర్ఎస్‌లో చేరిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను గౌరవించి, మంత్రి పదవులు ఇస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చుకుంటూ పోతుంటే బీఆర్ఎస్‌కు మోహం చెల్లటం లేదు కాబట్టే సబితను అడ్డం పెట్టుకుంటున్నారని మండి పడ్డారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, నాయకులు సాయిరి దేవయ్య, గసికంటి సంపత్, రామిడి తిరుపతి, ఇర్ఫాన్, శ్రీనివాస్‌రెడ్డి, మర్రి ఓదెలు, బాపురెడ్డి, కనుకం సంపత్, పొంద్రాల కనుకరాజేశం, రామగిరి సంతోష్, మహేందర్ పాల్గొన్నారు.